# SSC PUBLIC EXAMS T.S – 2020
## Model Paper – III

Sub: **తెలుగు ప్రథమభాష** | తెలుగు–2 | Time:2.45 | Marks: 40

**పార్టు –ఎ** 20 మార్కులు

**1. అవగాహన– ప్రతిస్పందన ( చదవడం–అవగాహన చేసుకోవడం)**

**అ) క్రింద పేరాను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.** 5X1=5

విశ్వామిత్రుడు సమాధానమిస్తూ “పౌలస్త్య వంశజుడైన విశ్రవసడనే ముని కుమారుడు రావణాసురుడు. అతడు కుబేరుని సోదరుడు అనేక రాసబలాలు కలవాడు. బ్రహ్మ ఇచ్చిన వరాల వల్ల అతని గర్వం ఇబ్బడిముబ్బడైంది. ముల్లోకాలనూ అల్లకల్లోలం చేస్తున్నాడు. అటువంటి వాడికి యజ్ఞం భగ్నం చేయడమనేది అల్పంగాతోస్తున్నది. అందుకే ఇటువంటి పనులల్లో పాల్గొనడు. మారీచ, సుబాహులు ఇతని చేత ప్రేరితులై యజ్ఞాలకు విఘ్నాలను కలిగిసున్నా”రనగానే దశరథుడు మరింత మండిపడ్డాడు.

1. రావణాసురుడు ఎవరికి కొడుకు, ఏ వంశంలోని వాడు?
2. ముల్లోకాలను అల్లకల్లోలం చేస్తున్నది ఎవరు?
3. యజ్ఞాలను భగ్నం చేస్తున్నది ఎవరు?
4. విశ్వామిత్రుడు ఎవరికి సమాధానం ఇస్తున్నాడు?
5. ఏ విషయం అల్పంగా తోస్తున్నది? ఎవరికి?

**ఆ) కింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.** 5X1=5

ప్రకృతి అందచందాలు అమూల్యమైన సంపదలు. గలగల పారే సెలయేరు. ఉదయించే అరుణ కిరణాల సూర్యుడు, పక్షుల కిలకిలా రావాలు, పచ్చని కొంగేసినట్లున్న వనసీయలు ఒకటేమిటి? ఎన్నెన్నో అందాలతో విలసిల్లే పల్లె ఆనందానికి నెలవు పల్లె. ఆశ్రయమిచ్చి అక్కున చేర్చుకునే తల్లి, ఆప్యాయతకు, అనురాగాలకు పట్టుగొమ్మ పల్లె. అమాయకత్వం, దివ్యత్వంతో ఉన్న అద్భుత శిల్పం, ఆధ్యాత్మిక భావాలు కలది. సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం పల్లె. అందుకే పల్లెను తల్లితో పోల్చి ఎందరో కవులు అందంగా కవితలు, కథలు, గేయాలు ఎన్నోన్నో రాశారు.

6. అమూల్య సంపదలు అంటే ఏమిటి?
7. పల్లెను ఎవరితో పోల్చారు?
8. పల్లె దేనికి నిలయం?
9. కవులు ఏమేమి రాశారు? ఎవరి గూర్చి రాశారు?
10. పై పేరాకు శీర్షిక పెట్టండి?

**ఇ) కింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి.** 5X1=5

11. తెలంగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము!రా
జలలాముందనువాని పీచమడచన్ సాగంచె యుద్ధమ్ము!భీ
తిలిపోయెన్ జగమెల్ల యేమియగునో తెల్యంగరాకన్! దిశాం
చలముల్ శక్రథను:పరంపరలతో సయ్యాటలాడెన్ దివిన్

(లేదా)

వేద పురాణశాస్త్ర పదవీ నదవీచసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయామివరా! యిటు రమ్మని పిల్చె హస్తసం
జ్ఞాదరలీల రత్ని ఖచితా భరణంబులు ఘల్లు ఘల్లనన్!

**ఈ) కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకొని ప్రశ్నలకు సామాధానాలు రాయండి.** 5X1=5

ధనము కూడబెట్టి ధర్మంబు సేయక
తాను తినక లెస్స దాచుగాక
తేనెటీగ గూర్చి తెరువరికీయదా
విశ్వదాభిరామ వినురవేమ!

12. ధనము కూడబెట్టి తినని వారెవరు?
13. తేనెటీగ తేనెను ఎవరిపాలు చేస్తుంది?
14. “లెస్స” అనే పదానికి అర్థం రాయండి?
15. ఈ పద్యము ఏ శతకంలోనిది?
16. పద్యం “మకుత” రాయండి?

2. వ్యక్తీకరణ–సృజానాత్మకత

**ఉ) కింది ప్రశ్నలలో రెండింటికి జవాబులు రాయండి.** 5X2=10

17. "వీరుల త్యాగాన్ని అభినందిస్తూ" అభినందన వ్యాసం రాయండి.
18. "హరితాహారం" యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ 5 నినాదాలు రాయండి.
19. "పల్లె జీవితం"పై గేయం రాయండి.

---

**పార్టు –బి** 20X1/2=10

---

1. భాషాంశాలు (పదజాలం)

**అ) ఈ కింది జాతీయాలను ఏ సంధర్భంలో వాడుతారో రాయండి.**

1. తలదాచుకోవడం :........................................................................
2. నిట్టూర్పు :........................................................................

**ఆ) క్రింది పదాలకు అర్థాలను గుర్తించి సరైన గుర్తును బ్రాకెట్లలో రాయుము.**

3. సమస్యలు వచ్చినప్పుడు జంకని వాడే మనిషి ( )
   అ. భయపడని ఆ. భయపడు ఇ. భాధపడు ఈ. జాలిపడు
4. విధ్యార్థులు వారి ఉన్నతికి కష్టపడి చదవాలి. ( )
   అ. సంతోషానికి ఆ. సుఖానికి ఇ. ప్రగతికి ఈ. ఆరోగ్యంకు
5. డబ్బులు సంపాదించడం సులువుకాని యశస్సు సంపాదించడం కష్టం ( )
   అ. మంచిపేరు ఆ. కీర్తన ఇ. మంచిగుణాలు ఈ. ఏవీకావు
6. వెండి చట్టువముతో భోజన పదార్థాలు వడ్డించాలి ( )
   అ. గిన్నె ఆ. కంచము ఇ. పళ్ళెము ఈ. ప్లేట్
7. ఆకాశంలో వెన్నెల బాగా ఉంది. కౌముది వెలుగులో పిల్లలు ఆడుతున్నారు. జ్యోత్స్న ఒంటరిగా ఉంది. ఈ వాక్యంలోని పర్యాయపదాలు ( )
   అ. వెన్నెల,ఆకాశం,వెలుగు ఆ. జ్యోత్స్న,పిల్లలు,ఆకాశం ఇ.వెన్నెల,కౌముది,జ్యోత్స్న ఈ.కౌముది,జ్యోత్స్న,ఉంది.
8. వటువు మా ఇంట్లో పూజా కార్యాక్రమాలు జరిపించాడు. ( )
   అ. బ్రహ్మచారి,వడుగు ఆ. బ్రహ్మ,బ్రహ్మచారి ఇ. వడుగు,గిడుగు. ఈ. పిలుపు,పిడుగు
9. ప్రశంసకు సరైన పర్యాయపదాలు ( )
   అ. మెప్పు,ముప్పు ఆ.చెప్పడం, ఒప్పుకోవడం ఇ. మంచి,చెడు ఈ. పొగడ్త,స్తోత్రం
10. నా జీవనము చాలా ఆనందంగా ఉంది. గీతగీసిన పదానికి నానార్థం గుర్తించు. ( )
    అ. బ్రతుకు,జీవితం ఆ. బ్రతుకు,నీళ్ళు ఇ. జీవం,మనస్సు ఈ. ఆనందం,సంతోషం
11. ఘనము నానార్థాలు ( )
    అ. మేఘం,గంట ఆ. ఎక్కువ,తక్కువ ఇ. గుణం,కుండ ఈ. మేఘము,ఏనుగు
12. ధాశరధి కవి అంటే నాకు చాలా ఇష్టం. నానార్థాలు కానివి ఏవి ( )
    అ. పండితుడు,ఋషి ఆ. జలపక్షి,శుక్రుడు ఇ. ధాశరధి,రచయిత ఈ. కవిత్వంచెప్పెకవి,శుక్రుడు
13. కరెంటు స్తంభము వల్ల ప్రమాదం, వికృతి పదం గుర్తించు ( )
    అ.కంభము ఆ. సంభము ఇ. స్తంభం ఈ. కరెంటు
14. సంద్రము అనే పదానికి ప్రకృతి పదము. ( )
    అ. సాంద్రము. ఆ. వారధి ఇ. జలధి ఈ. సముద్రము
15. రాముని అంబ కౌసల్య ( )
    అ. అమ్మమ్మ ఆ. అత్త ఇ. అమ్మ ఈ. అవ్వ
16. దమ్మము కు ప్రతి ప్రకృతి పదము గుర్తించుము ( )
    అ. దర్మము ఆ. దరము ఇ. దమ్మ ఈ. అవ్వ
17. విశ్వమంతటా వ్యాపించియుండువాడు ( )
    అ. శివుడు ఆ. విష్ణువు ఇ. బ్రహ్మ ఈ. ఇంద్రుడు
18. కృపాణం అన్ని పదానికి వ్యుత్పత్తి ( )
    అ. దయను పోగొట్టునది. ఆ. దయకలది ఇ. కృపకలది ఈ. కృపతో ఉంటుంది.